సాక్షి

అల్లూరి సీతారామరాజు జిల్లా

బుధవారం । 6 । డిసెంబర్ । 2023



రేపటి నుంచి పవిత్రోత్సవాలు

రుషికొండ దివ్యక్షేత్రంలో ఈ నెల 7నుంచి 10వరకు పవిత్రోత్సవాలు నిర్వహించను న్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. 8లో



8న మేరిమాత పండగ 8లో

విశాఖలోని పాత పోస్టాఫీస్ వద్ద గల కొండగుడి విశాఖపురి మేరిమాత పండగను ఈనెల 8వ తేదీన నిర్వహించనున్నారు.



ఘనంగా నిత్య కల్యాణం

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారి నిత్యకల్యాణం మంగళవారం విశేషంగా జరిగింది.

న్యూస్‌రీల్

సమన్వయంతో సహాయక చర్యలు



● ఐటీడీఏ పీవో అభిషేక్

సాక్షి,పాడేరు: మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో ఏజెన్సీలో భారీ వర్షాలు కురుస్తున్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఐటీడీఏ పీవో వి.అభిషేక్ మంగళవారం ఓ ప్రకటనలో ఆదేశించారు. ముఖ్యమంత్రి, కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన అధికారులు సకాలంలో స్పందించాలన్నారు. ప్రధాన గెడ్డలు, వాగులలో వరద ప్రవాహం అధికంగా ఉన్నందున గిరిజనులు గెడ్డలు దాటి ప్రయాణాలు చేయవద్దన్నారు.అన్ని ఘాట్ రోడ్లలోను ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని, చెట్లు కూలితే వెనువెంటనే తొలగించాలన్నారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని, విద్యుత్ వ్యాధులు ప్రబలే పరిస్థితులు ఏర్పడితే వైద్యబృందాలు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, గిరిజనులకు సత్వర వైద్యసేవలు కల్పించాలని ఆయన కోరారు.

సందర్శిత ప్రాంతాలు వెలవెల

● తుపాను ఎఫెక్ట్



నిర్మానుష్యంగా గిరిజన మ్యూజియం

అరకులోయ రూరల్: గత మూడురోజుల నుంచి తుపాను కారణంగా కురుస్తున్న వర్షాలు పర్యాటక రంగంపై తీవ్ర ప్రభావం చూపాయి. పర్యాటకులు రాకపోవడంతో సందర్శిత ప్రాంతాలు వెలవెలబోతున్నాయి. అరకులోయ గిరిజన మ్యూజియం, పద్మాపురం గార్డెన్, కాఫీ మ్యూజియం పరిసరాలు సందర్శకులు రాక నిర్మానుష్యంగా కనిపించాయి.

కేకే లైన్‌లో పలు రైళ్ల రద్దు

తాటిచెట్లపాలెం: కేకే లైన్‌లో తైడ-శివలింగపురం సెక్షన్ పరిధిలో భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడడంతో ఈ మార్గంలో ప్రయాణించే రైళ్లు రద్దు చేసినట్లు వాల్తేర్ డివిజన్ సీనియర్ డీసీఎం త్రిపాఠి తెలిపారు. మంగళవారం రాత్రి బయల్దేరాల్సిన విశాఖపట్నం-కిరండూల్(18514) నైట్ ఎక్స్‌ప్రెస్, తిరుగు ప్రయాణంలో కిరండూల్‌లో బుధవారం రాత్రి బయల్దేరాల్సిన కిరండూల్-విశాఖపట్నం(18513) నైట్ ఎక్స్‌ప్రెస్ రద్దయినట్లు పేర్కొన్నారు. బుధవారం ఉదయం బయల్దేరాల్సిన విశాఖపట్నం-కిరండూల్(08551) పాసింజర్ స్పెషల్, తిరుగు ప్రయాణంలో కిరండూల్‌లో గురువారం బయల్దేరాల్సిన కిరండూల్-విశాఖపట్నం(08552) పాసింజర్ స్పెషల్ రద్దు చేసినట్లు తెలిపారు. కిరండూల్‌లో మంగళవారం బయల్దేరిన కిరండూల్-విశాఖపట్నం(18513) నైట్ ఎక్స్‌ప్రెస్ వయా కోరాపుట్, రాయగడ, విజయనగరం, కొత్తవలస మీదుగా ప్రయాణిస్తుంది.

12న అనంతుని దీపోత్సవం



అనంతుని మెట్ల మార్గాన్ని పరిశీలిస్తున్న నార్త్ ఏసీపీ శివరామిరెడ్డి

పద్మనాభం: పద్మనాభంలో కొలువైన అనంత పద్మనాభ స్వామి దీపోత్సవం ఈ నెల 12న జరగనుంది. ఈ కార్యక్రమానికి పోలీస్ శాఖ తరఫున పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు నార్త్ ఏసీపీ ఎం.శివరామిరెడ్డి వెల్లడించారు. అనంత పద్మనాభ స్వామి మెట్లు, పరిసర ప్రాంతాలను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ బందోబస్తుకు సుమారు 400 మంది పోలీసులను వినియోగిస్తున్నట్లు తెలిపారు. అవసరమైన చోట బారికేడ్లు ఏర్పాట్లు చేయాలని, దీపోత్సవం రోజున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సీఐ ఎస్.సన్యాసినాయుడును ఆదేశించారు. స్టేషన్‌లో పలు రికార్డులను పరిశీలించి.. సిబ్బందికి పలు సూచనలు చేశారు.

10 నుంచి క్యారమ్స్ పోటీలు

విశాఖ స్పోర్ట్స్: గీతం కేఆర్ఎం ఇండోర్ స్టేడియం వేదికగా ఈ నెల 10 నుంచి 13వ తేదీ వరకు ఫెడరేషన్ కప్ క్యారమ్స్ టోర్నీ జరగనుంది. ఆల్ ఇండియా క్యారమ్స్ సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్ర క్యారమ్స్ సంఘం సహకారంతో నిర్వహిస్తున్న ఈ టోర్నీలో పలు రాష్ట్రాలు, సంస్థల బోర్డ్‌లకు చెందిన ఆటగాళ్లు పోటీపడనున్నారు. నాలుగు రోజుల పాటు నాకవుట్ పద్ధతిలో పురుషుల సింగిల్స్, డబుల్స్‌తో పాటు మహిళల సింగిల్స్, డబుల్స్ పోటీలు జరుగుతాయి.

యంత్రాంగం అప్రమత్తం

- ఎడతెరిపి లేకుండా వర్షాలు
- జిల్లా వ్యాప్తంగా 1257.8 ఎంఎం నమోదు
- అత్యధికంగా అనంతగిరి, అత్యల్పంగా వై.రామవరం
- పొంగిన వాగులు, గెడ్డలు
- వణికిస్తున్న చలిగాలులు

జిల్లా వ్యాప్తంగా మంగళవారం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. రెండు రోజులుగా ఈదురుగాలులు వీస్తున్నాయి. చలిగాలులు, వర్షం కారణంగా చాలా గ్రామాల్లోని ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. జిల్లా వాప్తంగా 1257.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, అత్యధికంగా అనంతగిరి, అత్యల్పంగా వై.రామవరంలో వర్షం కురిసింది.

సాక్షి,పాడేరు: మిచాంగ్ తుపాను నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. మంగళవారం ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండటంతో జన జీవనం స్తంభించింది. మరోవైపు ఈదురుగాలుల ప్రభావం ఎక్కువగా ఉంది. జిల్లా ప్రజలు చలిగాలులకు వణికిపోతున్నారు. ఇళ్ల నుంచి బయటకు రావడం లేదు. జిల్లా వ్యాప్తంగా గెడ్డలు, వాగులలో వరద ఉధృతి నెలకొంది. గెడ్డల అవతల ఉన్న గ్రామాల ప్రజలకు జిల్లా యంత్రాంగం అప్రమత్తం చేసింది. అవతల గ్రామాలను అధికార యంత్రాంగం అప్రమత్తం చేసింది.కోతకోయని వరి,రాగుల పంటలతో పాటు దిగుబడి దశలో ఉన్న రాజ్‌మా, వలిసెల పంటలు తడిచిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వరి పనలు, కుప్పలకు రైతులు ప్లాస్టిక్ కవర్లు, టార్పాలిన్లు కప్పారు. వరి పంట కోయని ప్రాంతాల్లో నీరు పోయేలా కాల్వలు ఏర్పాటు చేసుకుని జాగ్రత్త పడ్డారు.

1257.8 ఎంఎం నమోదు

జిల్లా వాప్తంగా 1257.8 మిల్లీమీటర్ల వర్షపాతం మంగళవారం రాత్రి 8.30గంటలకు నమోదైంది. అనంతగిరి మండలంలో అత్యధికంగా 158.4, డుంబ్రిగుడలో 82.4 అరకులోయ 78.6, హుకుంపేటలో 75.4, రాజవొమ్మంగిలో 73, గంగవరంలో71.2, కూనవరంలో 69.6, ఎటపాకలో 68.2, జి.మాడుగులలో 64.8, గూడెం కొత్తవీధిలో 61.8, కొయ్యూరులో 60.2, అడ్డతీగలలో 58.6, పాడేరులో 58, రంపచోడవరంలో 44.4, చింతూరులో 41.4 మారేడుమిల్లిలో 38.2, చింతపల్లిలో 36.8, పెదబయలు 34.2, వీఆర్‌పురంలో 32.4, ముంచంగిపుట్టు 27.2, దేవీపట్నంలో 14.8, వై.రామవరంలో 8.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని కలెక్టరేట్ అధికారవర్గాలు తెలిపాయి.

రోడ్డుకడ్డంగా కూలిన చెట్లు..

జి.మాడుగుల: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి నుర్మతి రోడ్డు మార్గంలో చెట్లు నేలకూలాయి. భీరం పంచాయతీ వనెల్బ గ్రామం వద్ద విద్యుత్ వైర్లపై రోడ్డుకు అడ్డంగా కూలిన చెట్లను సీఐ రమేష్, ఎస్ఐ శ్రీనివాస్ అధ్వర్యంలో సిబ్బంది తొలగించి వాహన రాకపోకలను పునరుద్ధరించారు.

దోనెలపల్లిలో దెబ్బతిన్న ఇంటి శ్లాబ్

గంగవరం : దోనెలపల్లి ఆర్‌అండ్ ఆర్ కాలనీలో శ్లాబ్ దెబ్బతిన్న ఇంటిని మంగళవారం తహసీల్దార్ ఎం.శ్రీమన్నారాయణ, వీఆర్వో రాజామణి పరిశీలించారు. నష్టం రూ.50 వేల వరకు ఉంటుందని, ఉన్నతాధికారులకు నివేదిస్తామని తహసీల్దార్ పేర్కొన్నారు.

ముంపులో మిర్చితోటలు..

ఎటపాక: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కన్నాయిగూడెం నుంచి నందిగామ వరకు పలు ప్రాంతాల్లో కోసి ఉంచిన వరి పనల్లో నీరు చేరింది. గౌరిదేవిపేట, గన్నవరం ప్రాంతంలో మిర్చి తోటల్లో నీరు నిలిచిపోయింది. దీనివల్ల పూత, పిందె రాలిపోవడమే కాకుండా తెగుళ్ల సోకే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు. తడిచిన పంటలను తహసీల్దార్ పృథ్వీ, ఏవో రాబిన్ పరిశీలించారు.

చింతపల్లి రూరల్: తుపాను కారణంగా మంగళవారం వీచిన గాలులకు లంబసింగి ఘాట్‌లో చెట్టునేలకొరగడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.

పొంగిన గోస్తనీ, శారదా..

అనంతగిరి: మండలంలోని గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్లన్నీ జలమయం అయ్యాయి. పంట పొలాలు వర్షపునీటితో నిండిపోయాయి. ఈదురుగాలులకు చెట్టుకొమ్మలు విరిగిపడ్డాయి. రొంపల్లి, పినకోట, పెదకోట, కివర్ల, లంగుపర్తి పంచాయతీల్లో పలు గ్రామాలకు ఆనుకుని ఉన్న గెడ్డలు పొంగిప్రవహించడంతో గిరిజనులు ఇళ్లకే పరిమితమయ్యారు. కాశీపట్నం గోస్తనీ, శారద గెడ్డ పొంగి ప్రవహిస్తున్నాయి.

రాజవొమ్మంగి: మండలంలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. వట్టిగెడ్డ గ్రామంలో మంగళవారం కురిసిన వర్షానికి నీరు ఇళ్లల్లోకి వచ్చేసింది. ఈ ప్రాంతంలో ఎన్‌హెచ్ 516 ఈ రహదారి నిర్మాణ పనులు జరుగుతుండటంతో రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీలు మట్టితో కూరుకుపోయాయి. దీంతో వర్షపు నీరు ఎక్కడికక్కడ నిలిచిపోయింది. వర్షపు నీరు ఇళ్లలోకి వచ్చి చేరిందని తెలిసిన ఎస్ఆర్‌సీ రోడ్ నిర్మాణ సంస్థ సిబ్బంది పొక్లెయిన్ సహాయంతో నీరు దిగువకు పోయేలా ఏర్పాటు చేశారు.



పాడేరు పాత బస్టాండ్ అంబేడ్కర్ సెంటర్ ప్రాంతంలో కురుస్తున్న వర్షం



గుత్తులపుట్టు సమీపంలో తడిచిన వరిపనలపై కప్పిన ప్లాస్టిక్ కవర్లు



చెట్టు తొలగింపును పర్యవేక్షిస్తున్న సీఐ రమేష్, ఎస్ఐ శ్రీనివాస్



అనంతగిరి ప్రాంతంలో పొంగి ప్రవహిస్తున్న శారద గెడ్డ



చుట్టమెట్టలో కూలిన పెంకుటిల్లు



ఇంటిని పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్రీమన్నారాయణ



వట్టిగెడ్డలో ఇళ్లలోకి చేరిన వరద నీరు తొలగింపు



గౌరిదేవిపేటలో నీట మునిగిన మిర్చి తోటలు



లంబసింగి ఘాట్‌లో నేలకొరిగిన చెట్టు

కాఫీ రైతులకు త్వరితగతిన చెల్లింపులు

కలెక్టర్ సుమిత్‌కుమార్

చింతపల్లి రూరల్: కాఫీ పండ్లను సరఫరా చేసిన రైతులకు త్వరితగతిన చెల్లింపులు చేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం ఆయన స్థానిక కాఫీ పల్పింగ్ యూనిట్‌ను సందర్శించారు. గొడౌన్‌లో నిల్వ చేసిన తడి పొడి పార్చిమెంట్ నిల్వలను పరిశీలించారు. తుపాను నేపథ్యంలో కాఫీ పార్చిమెంట్‌ను నిల్వ చేయడంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు దళారులకు అమ్మి మోసపోకుండా వారికి అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. రోటరీకి జనరేటర్ సమకూర్చి వినియోగంలోకి తేవాలని ఆదేశించారు. రైతుల నుంచి ఇప్పటివరకు 562 టన్నుల కాఫీ పండ్లను కొనుగోలు చేసి, ఇప్పటివరకు వారికి రూ.1.75 కోట్లు చెల్లించమన్నారు. మిగిలిన మొత్తాన్ని త్వరలోనే చెల్లిస్తామన్నారు. అనంతరం తాజంగిలో నిర్మిస్తున్న గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల మ్యూజియం నిర్మాణ పనులను పరిశీలించారు. పనులను వేగవంతం చేయాలని గిరిజన సంక్షేమశాఖ అధికారులకు సూచించారు. జనవరి నెలాఖరులోగా శ్లాబ్, వాటర్ సప్లై, శ్లాబ్ పనులు పూర్తి చేయాలని సూచించారు. గిరిజన సంక్షేమ శాఖ డీఈ చాణక్య , మాక్స్ అధ్యక్షులు సెగ్గె కొండలరావు, అకౌంటెంట్ సత్యనారాయణ పాల్గొన్నారు.



కాఫీ నిల్వలను పరిశీలిస్తున్న కలెక్టర్ సుమిత్ కుమార్

విద్యుత్ షాక్‌తో యువకుడి మృతి

- గాలులకు ఇంటిని తాకిన విద్యుత్ తీగలు
- కిటికీని పట్టుకోవడంతో షాక్‌కు గురైన వ్యక్తి



వెంకటేష్ (ఫైల్)

కొయ్యూరు : కినపర్తిలో విద్యుత్ షాక్‌తో ఒకరు మరణించారు. రిట్టమానిపాలేనికి చెందిన పొట్టిక వెంకటేశ్(25) మంగళవారం కినపర్తిలో నివాసం ఉంటున్న అన్న కిరణ్ ఇంటికి వెళ్లాడు. అయితే తుపాను కారణంగా గాలులకు విద్యుత్ తీగలు రేకుల షెడ్‌ను తాకాయి. ఇంటిలో ఉన్న వెంకటేశ్ కిటికీని అనుకుని ఉన్నారు. దీంతో ఇనుప ఊచల నుంచి వచ్చిన విద్యుత్ ఘాతానికి గురయ్యాడు. స్థానికులు అది చూసి భయంతో కొంత సేపు వెళ్లలేకపోయారు. చివరకు ధైర్యం చేసి విద్యుత్‌ను ఆపించి వెంకటేశ్‌ను బయటకు తీశారు. అక్కడ నుంచి వెంటనే కృష్ణాదేవిపేట ఆస్పత్రికి తరలించారు. అప్పటికే అతను మరణించినట్టుగా వైద్యులు ధ్రువీకరించారు. మృతుడికి స్వగ్రామం రిట్టమానిపాలెంలో అంత్యక్రియలు నిర్వ హించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచ్ రీమెల శ్రీను కోరారు.



మృతదేహం వద్ద రోధిస్తున్న బంధువులు

బైక్ అదుపు తప్పి ప్రమాదం

- ఒకరి మృతి, మరొకరికి స్వల్పగాయాలు
- పాడేరు ఘాట్‌లో రాజపురం సమీపంలో ఘటన
- మృతుడు అనకాపల్లి జిల్లా వాసి

సాక్షి, పాడేరు: పాడేరు ఘాట్‌లోని రాజపురం సమీపంలో బైక్ అదుపుతప్పి ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, మరొక వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. మంగళవారం జరిగిన సంఘటన వివరాలిలా ఉన్నాయి. అనకాపల్లి జిల్లా వి.మాడుగుల మండలం వీరనారాయణం గ్రామానికి చెందిన శరగడం శ్రీధర్ (24), ఆదిబాబు తాపీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. పాడేరులో పనులు చూసుకుని సాయంత్రం బైక్‌పై వీరిద్దరూ స్వగ్రామానికి బయలుదేరారు. వర్షం కురుస్తున్న సమయంలో వారు వస్తుండగా బైక్ ఒక్కసారిగా అదుపు తప్పింది. దీంతో బైక్‌పై ఉన్న ఇద్దరు కింద పడిపోయారు. వీరిలో శ్రీధర్ తలకు తీవ్ర గాయమవడంతో సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. ఆదిబాబుకు స్వల్పగాయాలయ్యాయి. పిడుగు శబ్దం వచ్చిన సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. శ్రీధర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పాడేరు జిల్లా ఆస్పత్రికి తరలించారు. పాడేరు ఎస్ఐ రంజిత్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



సంఘటన స్థలంలో శ్రీధర్ మృతదేహం

కొలువుల జాతర

- పాడేరు వైద్య కళాశాలలో 256 పోస్టుల భర్తీ
- అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతిలో నియామకం
- ఈనెల 11 వరకు దరఖాస్తుల స్వీకరణ

సాక్షి,పాడేరు: జిల్లా కేంద్రమైన పాడేరులో నిర్మిస్తున్న వైద్య కళాశాల, సూపర్‌స్పెషాలిటీ సేవలతోపాటు 330 పడకల జనరల్ ఆస్పత్రిలో పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. వైద్య ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ ఆధీనంలో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ నుంచి అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ విధానంలో వివిధ కేటగిరీల్లో 256 పోస్టులను భర్తీ చేయనుంది. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 11వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు పాడేరు జిల్లా ఆస్పత్రిలో దరఖాస్తులు స్వీకరిస్తారు. భర్తీ ప్రక్రియ కలెక్టర్ సుమిత్‌కుమార్ అధ్యక్షతన జిల్లా సెలక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పారదర్శకంగా జరగనుంది.

వైద్య కళాశాలలో 66 పోస్టులు

స్టోర్ కీపర్ మూడు ,ఆడియో విజివల్ టెక్నీషియన్ ఒకటి, కంప్యూటర్ ప్రోగ్రామర్ ఒకటి.ఎలక్ట్రికల్ హెల్పర్ ఒకటి, జనరల్ డ్యూటీ నాలుగు, జూనియర్ అసిస్టెంట్ కమ్ కంప్యూటర్ అసిస్టెంట్ తొమ్మిది, ల్యాబ్ అటెండెంట్ తొమ్మిది, ల్యాబ్ టెక్నీషియన్ 12, లైబ్రరీ అసిస్టెంట్లు నాలుగు, మార్చురి అటెండెంట్స్ ఆరు, ఆఫీస్ సబార్డినేట్ 14, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఒకటి, ప్లంబర్ ఒకటి పోస్టులను భర్తీ చేయనున్నారు.

జనరల్ ఆస్పత్రిలో 190 పోస్టులు..

ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో రేడియోగ్రాఫిక్ టెక్నీషియన్ మూడు, అనస్థీషియా టెక్నీషియన్ పది, ,ఆడియోమెట్రి టెక్నీషియన్ ఒకటి, బయోమెడికల్ టెక్నీషియన్ మూడు, కార్డియోలజీ టెక్నీషియన్ మూడు, చైల్డ్ ఫిజియోలజిస్ట్ ఒకటి, క్లినికల్ ఫిజియోలిజిస్ట్ ఒకటి, కంప్యూటర్ ప్రోగ్రామర్ ఒకటి, డెంటల్ టెక్నీషియన్ ఒకటి, ఈసీజీ టెక్నీషియన్ మూడు పోస్టులు భర్తీ చేయనున్నారు. వీటితోపాటు ఎలక్ట్రికల్ హెల్పర్ ఒకటి, గ్రేడ్3 ఎలక్ట్రీషియన్ నాలుగు, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ 35,జనరల్ డ్యూటీ 52,జూనియర్ అసిస్టెంట్ కమ్ కంప్యూటర్ అసిస్టెంట్స్ 17 పోస్టులు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఇవి కాకుండా ల్యాబ్ అటెండెంట్ మూడు, ల్యాబ్ టెక్నీషియన్ ఏడు, మెడికల్ రికార్డు టెక్నీషియన్ రెండు, నెట్‌వర్క్ అడ్మినిస్ట్రేటర్ ఒకటి, ఆఫీస్ సబార్డినేట్ 14, ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్ ఐదు, ఫిజియోథెరపిస్ట్ రెండు, ప్లంబర్ ఒకటి, ఫిజియాట్రిక్ సోషల్ వర్కర్ రెండు, రెఫ్రాసిటియోనిస్ట్ ఒకటి, స్పీచ్‌థెరపిస్ట్ ఒకటి, స్టోర్ అటెండర్ నాలుగు, సిస్టమ్ అడ్మినిస్ట్రేటర్ ఒకటి చొప్పున భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది.

దరఖాస్తు చేసుకునే విధానమిలా..

నోటిఫికేషన్ వివరాలను వెబ్‌సైట్ www.visakhapatnam.nic.inలో ఉన్నాయి. పోస్టుల వివరాలు, నియమావళి, నిబంధనలను తెలుసుకున్న తరువాత దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకోవాలి.ఈ పోస్టులకు అర్హులైన అభ్యర్థులు తమ విద్యార్హతలు, ఉద్యోగ అర్హతలు,ఇతర ధ్రువపత్రాల జెరాక్స్ సెట్‌ను గెజిటెడ్ అధికారితో సంతకం చేయించి వాటిని దరఖాస్తుతో పాటు అందజేయాలి.పూర్తిచేసిన దరఖాస్తులను ప్రిన్సిపల్,ప్రభుత్వ వైద్యకళాశాల,పాడేరు కార్యాలయంలో ఈనెల 11వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు అభ్యర్థులు స్వయంగా అందజేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు.



పాడేరులోని జిల్లా ఆస్పత్రి

41 కేటగిరీల్లో భర్తీ



41 కేటగిరిలీల్లో 256 పోస్టులకు సంబంధించి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నాం. ప్రతి రోజు జిల్లా ఆస్పత్రిలో సాయంత్రం ఐదు గంటల వరకు కార్యాలయం పనిచేస్తుంది. పలు పోస్టులకు సంబంధించి ఇప్పటికి 206 దరఖాస్తులను స్వీకరించాం. వెబ్‌సెట్‌ను

– డాక్టర్ హేమలత,
వైద్య కళాశాల, ప్రిన్సిపాల్, పాడేరు

విశాఖ పోర్టు ఘనత

- కాల్సినేడ్ అల్యూమినా హ్యాండ్లింగ్‌లో సరికొత్త రికార్డు
- ఒకే నెలలో 7,630 మెట్రిక్ టన్నులు లోడింగ్‌తో విశాఖ పోర్టు చరిత్ర

దొండపర్తి : విశాఖ పోర్టు అథారిటీ మరో సరికొత్త రికార్డును నెలకొల్పింది. ఒకే నెలలో 7,630 మెట్రిక్ టన్నుల కాల్సినేడ్ అల్యూమినాను నౌకలో లోడింగ్ చేసి పాత రికార్డును అధిగమించింది. ఈస్ట్ క్యూ 3 బెర్త్‌లో ఈ ఏడాది నవంబర్‌లో సాధించిన 7,549 మెట్రిక్ టన్నుల రికార్డును తిరగరాసింది. ఉత్కల్ అల్యూమినా ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ ఎంవీ హెచ్‌పీసీ నౌకలో 7,360 మెట్రిక్ టన్నుల కాల్సినేడ్ అల్యూమినాను లోడింగ్ చేసింది. ఎంవీ హెచ్‌సీపీ నౌకకు శ్రావణ్ షిప్పింగ్ సర్వీస్, ఈశ్వర్ షిప్పింగ్ సర్వీసులు స్టీమర్ ఏజెంట్లుగా వ్యవహరించాయి. ఈ రికార్డును సాధించడంలో కృషి చేసిన స్టీమర్ ఏజెంట్లను, స్టివ్‌డోర్లతో పాటు పోర్టు ట్రాఫిక్ మేనేజర్ బి.రత్నశేఖర్‌రావును పోర్టు చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు అభినందించారు. పోర్టు సిబ్బంది మరింత కృషి చేయడం ద్వారా మంత్రిత్వ శాఖ విధించిన టార్గెట్‌ను అధిగమించాలని పిలుపునిచ్చారు. రికార్డును సాధించడంలో కీలక పాత్ర పోషించిన ట్రాఫిక్ విభాగం సిబ్బందిని పోర్టు డిప్యూటీ చైర్‌పర్సన్ దుర్గేష్ కుమార్ దూబె, కార్యదర్శి వేణుగోపాల్ అభినందించారు.

అరకు-విశాఖ రోడ్డులో నిలిచిన ట్రాఫిక్

- కొండపై నుంచి కొట్టుకు వచ్చిన మట్టి
- పేరుకుపోవడంతో రాకపోకలకు అంతరాయం

అనంతగిరి: మండలంలోని భీసుపురం కాఫీతోటల సమీపంలోని అరకు-విశాఖ ప్రధాన రహదారి పైకి మంగళవారం రాత్రి వర్షానికి కొండ ప్రాంతం నుంచి మట్టి కొట్టుకు వచ్చి పెద్దఎత్తున పేరుకుపోయింది. దీంతో వాహనాలు ముందుకు వెళ్లే పరిస్థితి లేనందున ట్రాఫిక్ నిలిచిపోయింది. అనంతగిరి మండలంలో మంగళవారం భారీ వర్షం కురిసింది. దీంతో కొండపై ఉన్న మట్టి రోడ్డుపైకి కొట్టుకువచ్చింది. వెంటనే పోలీసు, రెవెన్యూ అధికారులు అప్రమత్తమయ్యారు. గ్రామ వలంటీర్లు ముందుకు వచ్చి మట్టిని తొలగిస్తున్నారు. ప్రస్తుతానికి ద్విచక్ర వాహనాలు మాత్రమే రాకపోకలు సాగిస్తున్నాయి.



అరకు-విశాఖ ప్రధాన రహదారిపై కాఫీ తోటల సమీపంలో మట్టిలో కూరుకుపోయిన వాహనం

9న మెగా లోక్ అదాలత్

విశాఖ లీగల్: ఉమ్మడి విశాఖ జిల్లాలో ఈ నెల 9న జరిగే మెగా లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ పిలుపునిచ్చారు. ఉమ్మడి విశాఖ జిల్లా న్యాయమూర్తులతో మంగళవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ న్యాయవాదులు, న్యాయమూర్తులు, కక్షిదారులు, వివిధ ప్రభుత్వ సంస్థల ప్రతినిధులు మెగా లోక్ అదాలత్‌లో పాల్గొనాలని కోరారు. పౌర, నేర శిక్షాస్మృతి పరిధిలోని ఎంపిక చేసిన కేసులు, నిరాధరణకు గురైన చెక్కులు, బ్యాంకులు, బీమా కంపెనీ, ఇతర ప్రభుత్వ సంస్థలు, మహా నగర పాలక సంస్థ, వీఎంఆర్డీఏ తదితర సంస్థలు తమ కేసులను రాజీ చేసుకోవచ్చన్నారు. రాజీ కాగలిగిన కేసులను పోలీస్ అధికారులు గుర్తించి.. ఎటువంటి సమస్య లేకుండా వాటి రాజీకి కృషి చేయాలని కోరారు. సమావేశంలో మెట్రో సెషన్స్ జడ్జి శ్రీదేవి, అదనపు న్యాయమూర్తి ఎం.వెంకటరమణ, విశాఖ న్యాయ సేవా ప్రాధికార సంస్థ కార్యదర్శి ఎం.వి.శేషమ్మ, జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు చింతపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్

క్లుప్తంగా

బాలిక అదృశ్యంపై కేసు నమోదు


దీపిక

చింతూరు: మండలంలోని కన్నాపురంకు చెందిన పాయం దీపిక(12) అనే బాలిక ఈనెల 3వ తేదీన అదృశ్యమైనట్టు చింతూరు ఎస్‌ఐ శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. గ్రామానికి చెందిన పాయం బజారు కుమార్తె దీపిక ఈనెల 3న కూర తెచ్చేందుకు సమీపంలోని మేనమామ ఇంటికి వెళ్లి అదృశ్యమైందని ఆయన తెలిపారు. కుటుంబసభ్యులు తమ బంధువుల ఇళ్లతో పాటు చుట్టు పక్కల గ్రామాల్లో వెతికినా బాలిక ఆచూకీ లభ్యం కాలేదని తెలిపారు. ఈమేరకు బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి


అరకు సంతబయలు దుకాణా సముదాయంలో గుర్తు తెలియని మృతదేహం

డుంబ్రిగుడ : అరకు సంతబయలు గ్రామంలో అరకు–పాడేరు ప్రధాన రోడ్డు మార్గంలో ఉన్న దుకాణ సముదాయంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్టు స్థానికులు మంగళవారం తెలిపారు. తుపాను కారణంగా రెండు రోజుల పాటు భారీ వర్షంతో పాటు సోమవారం రాత్రి కురిసిన వర్షానికి చలికి తట్టుకోలేక మృతి చెంది ఉంటారని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు. బ్లాకలర్ షర్టు వేసుకుని ఉన్న ఆ వ్యక్తి ఏ ప్రాంతానికి చెందినవాడో తెలియదని స్థానికులు పేర్కొన్నారు. ఈ విషయంపై పోలీసులకు సమాచారం అందాల్సి ఉంది.

రేపటి నుంచి పవిత్రోత్సవాలు

కొమ్మాది: రుషికొండలో గల శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 7వ తేదీ నుంచి 10వ తేదీ వరకు తొలిసారిగా పవిత్రోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వహకులు తెలిపారు. గురువారం ఉదయం 6 నుంచి 8.30 గంటల వరకు అంకురార్పణ, శుక్రవారం పవిత్ర ప్రతిష్ట, శనివారం మధ్యాహ్నం 12 నుంచి 1 గంట వరకు పవిత్ర సమర్పణ, ఆదివారం ఉదయం 6 నుంచి 8 గంటల వరకు పూర్ణాహుతి నిర్వహిస్తామన్నారు.


ఏలేరు కడగండ్లకు చెక్

- ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం
- జిల్లాలో మూడో చోట్ల రూ.1.2 కోట్లతో ప్రైవేట్ చానళ్ల నిర్మాణం
- మొదటి సారిగా వీటి ద్వారా నదిలోకి నీరు విడుదల
- ఇక భారీ వర్షాలు కురిసినా ప్రమాదం లేదంటున్న అధికారులు

ఏలేరు కాలువ ముంపు సమస్యకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపింది. భారీ వర్షాలు కురిసే సమయంలో కాలువకు గండ్లు పడి ఆ నీరు పొలాలను, ఊళ్లను ముంచెత్తేది. దీంతో తుపాను సమయంలో ఈ ప్రాంత వాసులు బితుకుబితుకుమంటూ కాలం వెళ్లదీసేవారు. కాలువకు మూడు చోట్ల ప్రైవేట్ చానళ్లు నిర్మించి, ముంపు సమస్యను పరిష్కరించారు. వాటిలో రెండు చానళ్ల ద్వారా మొదటిసారిగా మంగళవారం నీటిని నదిలోకి అధికారులు విడుదల చేసి, మిచాంగ్ తుపాను సమయంలో పంటలను కాపాడారు. దీంతో ఈ ప్రాంత రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నాతవరం: ఏళ్ల తరబడి తుపాన్ల సమయంలో వెంటాడే ఏలేరు కాలువ నీటి ముంపు సమస్యకు మోక్షం లభించింది. ఏలేరు కాలువ సమీపంలో ఉండే గ్రామాల ప్రజలు ఏటా తుపాన్ల సమయంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని భయంతో కాలం వెళ్లదీసేవారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ఏలేరు కాలువపై రూ.1.20 కోట్లతో మూడు చోట్ల ప్రైవేట్ చానళ్లు నిర్మించింది. నాతవరం మండలం ఏలేరు కాలువ 60వ కిలోమీటర్ వద్ద ఓ చానల్ నిర్మించారు. అత్యవసర సమయంలో ఏలేరు కాలువలో నీటిని తగ్గించాలంటే ఈ చానల్ నుంచి నీటిని తాండవ నదిలోకి విడుదల చేస్తారు. అనకాపల్లి మండలంలో ఏలేరు కాలువపై 87వ కిలోమీటరు వద్ద మరో చానల్ నిర్మించారు. ఇక్కడ శారదా నదిలోకి నీటిని విడుదల చేస్తారు. మాకవరపాలెం మండలం కొండలఅగ్రహారం వద్ద మూడో చానల్ నిర్మించారు. అక్కడ నది లేకపోవడంతో రైతులు, గ్రామస్తుల అభీష్టం మేరకు కొండ గెడ్డలోకి నీరు వదులుతారు. ఇలా చానళ్ల ద్వారా నీరు తరలించే అవకాశం ఏర్పడటంతో ఎంత పెద్ద తుపాను వచ్చినా ఏలేరు కాలువ పరిసర ప్రాంతాలకు నీటి ముంపు సమస్య ఏర్పడదు. దీంతో కాలువ పరిసరాల్లోని గ్రామస్తులకు భయం తొలగింది.


60వ కిలో మీటరు వద్ద ప్రైవేట్ చానల్ ద్వారా తాండవ నదిలోకి విడుదల చేస్తున్న నీరు


ఎ.శరభవరంలో గ్రామం మధ్య నుంచి ఏర్పాటు చేసిన ఏలేరు కాలువ

విశాఖపట్నం ప్రజలకు తాగునీరు, పరిశ్రమలకు అవసరమైన నీటిని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఏలేశ్వరం రిజర్వాయరు నుంచి తరలించేందుకు ఉమ్మడి తూర్పుగోదావరి, ఉమ్మడి విశాఖపట్నం జిల్లాల పరిధిలో సుమారు 154 కిలో మీటర్ల పొడవున ఏలేరు కాలువ నిర్మించారు. అప్పటి నుంచి తుపాన్లు సంభవించినపుడు, ఏలేరు కాలువలో నీటి ఉధృతి పెరిగినపుడు ఈ కాలువకు ఇరువైపులా పొలాలున్న రైతులు, పలు గ్రామాల ప్రజలు ముంపు సమస్యతో బాధపడేవారు. ఏటా ఏదో ఒక చోట కాలువకు గండి పడడంతో ఆ పరిసరాల్లో ఉన్న పంట పొలాలు ముంపునకు గురై తీవ్ర నష్టం కలిగేది. ఈ రెండు జిల్లాల్లోని 12 మండలాల పరిధిలో పలు గ్రామాల మధ్య నుంచి ఏలేరు కాలువ ఉంది. కొన్ని గ్రామాలు ఏలేరు కాలువకు లోతట్టు ప్రదేశంలో ఉండడంతో గండిపడితే ముంపునకు గురయ్యేవి. దీంతో ఏటా తుపాన్ల సమయంలో కాలువకు ఇరువైపులా ఉన్న రైతులు, గ్రామస్తులు ఏలేరు అధికారులపై తీవ్ర ఒత్తిడి చేసేవారు. గత ప్రభుత్వాలు ఈ సమస్యను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేశాయి. రైతులు, ఈ ప్రాంత ప్రజలు తమ సమస్యను ప్రజా ప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో రెండేళ్ల కిందట వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏలేరు కాలువ ముంపు సమస్య పరిష్కారానికి ఏర్పాట్లు చేసింది. 2022లో మూడు చానళ్ల నిర్మాణం పూర్తయింది. వీటిలో రెండు చానళ్ల ద్వారా మంగళవారం తాండవ నదిలోకి 30 క్యూసెక్కుల నీరు, శారదా నదిలోకి 30 క్యూసెక్కుల నీటిని విడిచిపెట్టారు. నిర్మాణం పూర్తయిన తరువాత ఇలా నీటిని విడిచిపెట్టడడం ఇదే మొదటి సారి.

ఏటా గ్రామంలోకి నీరు వచ్చేది



మా గ్రామం ఏలేరు కాలువ గట్టుకు ఆనుకుని ఉంది. పంట పొలాలు కూడా ఏలేరు కాలువ దిగువ ప్రాంతంలో ఉన్నాయి. ఏలేరు కాలువకు గండ్లు పడే సమయంలో పొలాలు ముంపునకు గురయ్యేవి. ఏలేరు కాలువలో నీటి ఉధృతి పెరిగితే ఆ నీరంతా పొలాల్లోనే ఉండేది. గ్రామంలోకి కూడా నీరు వచ్చేది. చానళ్ల నిర్మాణం పూర్తియిన తరువాత గండ్లు పడడం లేదు.

– కర్రి వెంకటరమణ ఎ.శరభవరం

ధైర్యంగా ఉంటున్నాం

ఏలేరు కాలువపై ప్రైవేట్ చానల్ నిర్మించాక ధైర్యంగా ఉద్యోగం చేస్తున్నాం. గతంలో తుపాన్ల సమయంలో రైతులు, ప్రజల నుంచి తీవ్ర ఒత్తిడి ఉండేది. చానళ్ల నిర్మాణం పూర్తయ్యాక కాలువకు గండ్ల సమస్య తప్పింది. అత్యవసర సమయంలో కాలువలో నీటిని ప్రైవేట్ చానళ్ల ద్వారా తాండవ, శారధా నదుల్లోకి విడుదల చేస్తున్నాం. మాకవరపాలెం మండలంలో గెడ్డలోకి నీరు విడుదల చేస్తాం. చానళ్లు లేకముందు కాలువలో నీటిని తగ్గించేందుకు అవస్థలు పడేవారం. ఏలేశ్వరంలో నీటిని నిలుపుదల చేస్తే మూడు రోజుల తర్వాత గానీ ఇక్కడ తగ్గేదికాదు. ఈలోగా తీవ్ర నష్టం జరిగిపోయేది. మిచాంగ్ తుపాను హెచ్చరికల కారణంగా నాలుగు రోజుల క్రితమే కాలువలో నీరు తగ్గించాం.

– నానాజీ, ఏలేరు కాలువ జేఈ, అనకాపల్లి

జైలులో సోషల్ ఇంక్యుబేషన్ సెంటర్


జైలు ఇంక్యుబేషన్ సెంటర్ సభ్యులతో అధికారులు

ఆరిలోవ: విశాఖ కేంద్ర కారాగారంలో జైళ్ల శాఖ ఉన్నతాధికారులు సోషల్ ఇంక్యుబేషన్ సెంటర్ ఏర్పాటు చేశారు. పలు స్వచ్ఛంద సంస్థలకు చెందిన ఐదుగురు ప్రతినిధులను ఈ కేంద్రంలో సభ్యులుగా నియమించారు. వీరు మంగళవారం కేంద్ర కారాగారాన్ని సందర్శించారు. ఇక్కడ ఖైదీలకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు, వసతులను పరిశీలించారు. అనంతరం జైలు అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జైలు సూపరింటెండెంట్ కిశోర్‌కుమార్ మాట్లాడుతూ జైలులో జరుగుతున్న అభివృద్ధి, ఖైదీలకు అందుతున్న సేవలు మరింతగా మెరుగుపరచడానికి సోషల్ ఇంక్యుబేషన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో అన్ని కేంద్ర కారాగారాల్లోనూ వీటిని ఏర్పాటు చేశారన్నారు.

8న మేరీమాత పండగ

- ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి వేలాదిగా తరలిరానున్న భక్తులు
- ప్రారంభమైన ఉత్సవ ఏర్పాట్లు

దాబాగార్డెన్స్: నగరంలోని పాత పోస్టాఫీస్ వద్ద గల కొండగుడి (రోస్‌హిల్స్)పై కొలువుదీరి అమలోద్భవి (విశాఖపురి మేరీమాత) రోస్‌హిల్స్‌పై వెలసిన మేరీ మాత పుణ్యక్షేత్రం విశాఖకు ప్రత్యేక ఆభరణం. దీనినే 'కొండగుడి'గా భక్తులు పిలుచుకుంటారు. ఏటా డిసెంబరు 8వ తేదీన జరిగే కొండగుడి పండగకు హిందూ, ముస్లిం, కథోలిక, కథోలికేతర క్రైస్తవులు అశేషంగా తరలివస్తారు. కొండమాత ఉత్సవాలు దాదాపు తొమ్మిది రోజుల పాటు సాగుతాయి. ఉత్సవాలు గత నెల 29వ తేదీన ప్రారంభమయ్యాయి. ఈ నెల 8వ తేదీ శుక్రవారం వరకూ జపమాల, దివ్యపూజ, స్వస్థత ప్రార్థనలు నిర్వహిస్తారు. కొండగుడిపై వెలసిన అమలోద్భవి మాత పట్ల అపారమైన నమ్మకం గల భక్తులు ఇక్కడ తలనీలాలు సమర్పించుకొని, అమ్మ ముందు మోకరిల్లుతారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచే గాక ఉభయగోదావరి, కృష్ణా జిల్లాల నుంచి భక్తులు వచ్చి తమ మొక్కులు తీర్చుకుంటారు.

8న నిర్వహించే పూజలు


విద్యుత్ దీపాల అలంకరణలో మేరీమాత గుహ

వేకువజాము 4.30 గంటలకు ఆంగ్లంలోను, 5 గంటలకు తెలుగులో గుహవద్ద, 5.15, 6 గంటలకు ఆంగ్లంలో దేవాలయం వద దివ్యపూజ, ఉదయం 5, 6 గంటలకు గుహవద్ద తెలుగులో దివ్యపూజ, 7.30 గంటలలకు గుహవద్ద తెలుగులో విశాఖ అగ్రపీఠాధిపతి డాక్టర్ మల్లవరపు ప్రకాష్ పోంటిఫికల్ దివ్యపూజాబలి, తిరిగి ఉదయం 10, 11, 12 గంటలకు గుహవద్ద తెలుగులో దివ్యపూజ నూతన గురువులచే నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు దివ్యసత్రసాద ఆరాధన కార్యక్రమం కత్తిపూడి విచారణకర్త ఫాదర్ సీహెచ్ రాజకుమార్‌చే నిర్వహించనున్నారు. అనంతరం విశాఖపురి మేరిమాత ద్వైమాస పత్రిక బైబిల్ క్విజ్, బైబిల్ పదకేళిలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేస్తారు. సాయంత్రం 5, 6 గంటలకు గుహవద్ద తెలుగులో దివ్యపూజ జరపనున్నారు.


ప్రధాన ఆలయం

ట్రాఫిక్ ఆంక్షలు ఇలా..

గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం అర్ధరాత్రి వరకు పోర్టు ఏరియా రోస్‌హిల్స్ కొండపై జరిగే విశాఖపురి(కన్యమరియమ్మ) పండగ సందర్భంగా రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే భక్తులకు ట్రాఫిక్ నిబంధనలను పోలీసులు సూచించారు. ఈ పండగకు సుమారు లక్ష మందికి పైగా వచ్చే అవకాశాలు ఉన్నందున వాహనా మళ్లింపుకు పలు సూచనలు చేశారు.

- పాత పోస్టాఫీస్‌కు ఆర్టీసీ బస్సులతో పాటు వచ్చే అన్ని వాహనాలు సున్నపువీధి నుంచి వెలంపేట, గోపాల్ ఆటో జంక్షన్, లక్ష్మీటాకీస్ మీదుగా విక్టోరియా రాణి విగ్రహం వద్ద చేరుకుని తిరిగి అదే దారిలో వెనక్కి వెళ్లాలి.
- బీచ్‌రోడ్డు, కోటవీధి వైపు వచ్చే వాహనాలు బీచ్ రోడ్డులోనే సెయింట్ అలోసిస్ స్కూల్ వరకు మాత్రమే అనుమతిస్తారు.
- సీహార్స్ జంక్షన్ నుంచి రోజ్‌హిల్స్‌కు వెళ్లే దారిలో ద్విచక్ర, నాలుగు చక్ర వాహనాలు మాత్రమే హార్బర్ ఓల్డ్ పోలీస్ స్టేషన్‌జంక్షన్ వెనుక ఆదాని రోడ్డు, పప్పుల గొడౌన్ రోడ్డులో పార్కింగ్ స్థలాలు అనుమతించబడును.
- కన్వేయర్ బెల్ట్ రోడ్డులో సీహార్స్ జంక్షన్, రైల్ క్రాసింగ్ జంక్షన్ నుంచి రోజ్ హిల్స్ కొండ డౌన్ వరకు ఎలాంటి వాహనాలు అనుమతించరు.
- పోర్టు ఏరియాలోని వేంకటేశ్వర గుడి నుంచి రోజ్ హిల్స్ వైపు కూడా వాహనాలు అనుమతించరు.
- ద్విచక్ర వాహన చోదకులు తమ వాహనాలను కృష్ణథియేటర్, పాత రైల్వేస్టేషన్ స్థలం వద్ద పార్కింగ్ చేసుకోవాలి.
- కార్లను హార్బర్, ఓల్డ్ పోలీస్‌స్టేషన్ వెనుక ఆదాని రోడ్డులో, పోర్టు వేంకటేశ్వర గుడి వద్ద పార్కింగ్ చేసుకోవాలి.
- యాత్రికులు తీసుకు వచ్చిన బస్సులు కాన్వెంట్ జంక్షన నుంచి పోర్టు ఆర్చ్‌లో నిర్దేశించిన స్థలంలో పార్కింగ్ చేసుకోవాలి.

భక్తిశ్రద్ధలతో కార్తీక తదియారాధన

సింహాచలం: సింహగిరిపై మంగళవారం కార్తీక తదియారాధనను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ కల్యాణ మండపంలో మధ్యాహ్నం 12 నుంచి 2.30 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని దేవస్థానం అర్చకులు, అధికారులు నిర్వహించారు. దేవస్థానం ఉద్యోగులు, ట్రస్టీబోర్డు సభ్యులు, భక్తులు, సింహగిరి నిర్వాసితులు స్వామివారి అన్నప్రసాదం స్వీకరించారు. ఏటా కార్తీక మాసంలో సింహగిరిపై తదియారాధన నిర్వహించడం పరిపాటిగా వస్తోందని స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్ తెలిపారు. దేవస్థానం ప్రధానర్చాకుడు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, పురోహిత్ అలంకారి కరి సీతారామాచార్యులు, వైదికులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాసమూర్తి, ఎస్‌డీసీ రామలక్ష్మి, ట్రస్ట్‌బోర్డు సభ్యులు గంట్ల శ్రీనుబాబు, సువ్వాడ శ్రీదేవి, బయ్యవరపు రాధ, దశమంతులు రామలక్ష్మి, పెనుమత్స శ్రీదేవి వర్మ, ఈఈలు శ్రీనివాసరాజు, రాంబాబు, ఏఈ హరి, ఏఈవోలు నరసింహరాజు, పాలూరి నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.


అన్నప్రసాదాన్ని స్వీకరిస్తున్న ఈవో శ్రీనివాసమూర్తి, ట్రస్ట్‌బోర్డు సభ్యులు

తీరం అల్లకల్లోలం

- ముందుకు వచ్చిన అలలు
- కోతకు గురైన తీరం





భీమునిపట్నం/కొమ్మాది : మిచాంగ్ తుపాను నేపథ్యంలో పెద్ద ఎత్తున కెరటాలు, బలమైన ఈదురు గాలులతో భీమిలి నుంచి గుడ్లవానిపాలెం బీచ్ వరకు తీరం అల్లకల్లోలంగా మారింది. మంగమారిపేట, రుషికొండ, సాగర్‌నగర్ బీచ్‌ల వద్ద కెరటాలు పెద్ద ఎత్తున ఎగసిపడి తీరాన్ని కోతకు గురిచేసింది. రుషికొండ బీచ్‌లో ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ పార్కు, సాగర్‌నగర్‌లో కొబ్బరితోట పార్కు నీట మునిగాయి. మంగమారిపేట, ఉప్పాడ, భీమిలి తీర ప్రాంతాల్లో సముద్రం కాస్త ముందుకు చొచ్చుకుని రావడంతో మత్స్యకారులు ఆందోళనకు గురయ్యారు. భీమిలి తీరంలో అలల తీవ్రతకు బోయివీధి గట్టు చాలా వరకు దెబ్బతింది. తుపాను హెచ్చరికల నేపథ్యంలో ఇప్పటికే మత్స్యకారులు వేటకు స్వస్తి చెప్పి, పడవలు, బోట్లు, వలలను సురక్షిత ప్రాంతాలకు తరలించుకున్నారు. ఈదురు గాలులు ప్రభావంతో ఈ ప్రాంతాల్లో కొన్ని చోట్ల విద్యుత్ అంతరాయం ఏర్పడింది. రుషికొండ బీచ్‌లో పర్యాటకులు సముద్రంలోకి వెళ్లకుండా ఎర్ర జెండాలను ఏర్పాటు చేశారు. కె.నగరపాలెం, కాపులుప్పాడ ప్రాంతాల్లో వర్షాలకు వరి పంట నీట మునిగింది.

రైల్వేస్టేషన్‌లో డాగ్ స్క్వాడ్ తనిఖీలు

తాటిచెట్లపాలెం: నార్కోటిక్స్‌ను గుర్తించడంతో ప్రత్యేక శిక్షణ పొందిన విక్కీ(స్నిఫర్ డాగ్) విశాఖ రైల్వే స్టేషన్‌లో విధులను ప్రారంభించింది. ఈ నెల 2న 12 కిలోల మత్తు పదార్థాలను గుర్తించింది. రైల్వేస్టేషన్‌లో మత్తు పదార్థాలు, అసాంఘిక శక్తులను గుర్తించడంలో టాస్క్‌ఫోర్స్, ఆర్పీఎఫ్‌లు కీలకపాత్ర పోషిస్తున్నాయి. స్టేషన్‌లో భద్రతా ప్రమాణాలు పెంపులో తాజాగా డాగ్ స్క్వాడ్ అందుబాటులోకి వచ్చింది.

ముగ్గురికి గాయాలు

కశింకోట : యలమంచిలి నుంచి అనకాపల్లి వైపు వస్తున్న వ్యాన్ రిపేర్ అవడంతో వంతెన వద్ద కారు వెనుక నిలిపారు. యలమంచిలి నుంచి అనకాపల్లి వస్తున్న లారీ వీటిని ఢీకొట్టింది. వ్యాన్ డ్రైవర్ జగన్నాథరావు, క్లీనర్ బాలకృష్ణ, కారు డ్రైవర్ వేణు గాయపడ్డారు. ఎన్టీఆర్ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు అదనపు ఎస్‌ఐ నాగేశ్వరరావు తెలిపారు.

పలు రైళ్ల రద్దు, మరికొన్ని దారి మళ్లింపు

తాటిచెట్లపాలెం : కాజీపేట–కొండాపల్లి సెక్షన్ వరంగల్, విజయవాడ–గూడూరు సెక్షన్ ఒంగోలు, సూరెడ్డిపాలెం స్టేషన్ల పరిధిలో జరుగుతున్న మూడో లైన్ నిర్మాణానికి సంబంధించిన ప్రి నాన్ ఇంటర్‌లాకింగ్, ఇంటర్‌లాకింగ్ పనుల నిమిత్తం విశాఖపట్నం మీదుగా ఈ మార్గంలో ప్రయాణించే పలు రైళ్లు ఆయా తేదీల్లో రద్దు చేస్తున్నట్లు, మరికొన్ని దారి మళ్లిస్తున్నట్లు వాల్తేర్ డివిజన్ సీనియర్ డీసీఎం త్రిపాఠి తెలిపారు. ఈనెల 5,6,8,9,11,12,13,15,16,18,19 తేదీల్లో తిరుపతి–పూరీ(17480) ఎక్స్‌ప్రెస్, 7,8,10,11,12,14,15,17,18,20,21 తేదీల్లో పూరీ–తిరుపతి (17479) ఎక్స్‌ప్రెస్, 7,10,14,17 తేదీల్లో తిరుపతి–బిలాస్‌పూర్(17482) ఎక్స్‌ప్రెస్, 9,12,16,19 తేదీల్లో బిలాస్‌పూర్ –తిరుపతి (17481)ఎక్స్‌ప్రెస్, 10,17 తేదీల్లో తిరుపతి–విశాఖపట్నం (22708) డబుల్ డెక్కర్ ఎక్స్‌ప్రెస్, 11,18 తేదీల్లో విశాఖపట్నం–తిరుపతి (22707)డబుల్ డెక్కర్ ఎక్స్‌ప్రెస్, 11,18 తేదీల్లో విశాఖపట్నం–ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ (22869) ఎక్స్‌ప్రెస్, 12, 19 తేదీల్లో ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ –విశాఖపట్నం(22870) ఎక్స్‌ప్రెస్, 11,18 తేదీల్లో విశాఖపట్నం–తిరుపతి (08583)స్పెషల్ ఎక్స్‌ప్రెస్, 12,19 తేదీల్లో తిరుపతి–విశాఖపట్నం (08584)స్పెషల్ ఎక్స్‌ప్రెస్, 9,16 తేదీల్లో హౌరా–ఎర్నాకుళం (22877)ఎక్స్‌ప్రెస్, 11,18 తేదీల్లో ఎర్నాకుళం–హౌరా (22878)ఎక్స్‌ప్రెస్, 13,20 తేదీల్లో తాంబరం–సంత్రగచ్చి (22842)ఎక్స్‌ప్రెస్, 11,18 తేదీల్లో సంత్రగచ్చి–తాంబరం (22841)ఎక్స్‌ప్రెస్, 15న హౌరా–మైసూరు (22817) ఎక్స్‌ప్రెస్, 17న మైసూరు–హౌరా(22818) ఎక్స్‌ప్రెస్, 15న సంత్రగచ్చి–ఎంజీఆర్‌చెన్నై సెంట్రల్ (22807) ఎక్స్‌ప్రెస్, 17న ఎంజీఆర్ చెన్నై సెంట్రల్–సంత్రగచ్చి (22808) ఎక్స్‌ప్రెస్, 7,14 తేదీల్లో టాటానగర్–యశ్వంత్‌పూర్(18111) ఎక్స్‌ప్రెస్, 10, 17 తేదీల్లో యశ్వంత్‌పూర్–టాటానగర్(18112) ఎక్స్‌ప్రెస్, 13న షాలిమర్–సికింద్రాబాద్(22849) ఎక్స్‌ప్రెస్, 15న సికింద్రాబాద్–షాలిమర్(22850) ఎక్స్‌ప్రెస్‌లు రద్దయ్యాయి.



భద్రతాపనుల నిమిత్తం ఈ నెల 16,17 తేదీల్లో విశాఖ–మహబూబ్‌నగర్(12861) ఎక్స్‌ప్రెస్, 17,18 తేదీల్లో మహబూబ్‌నగర్–విశాఖ(12862) ఎక్స్‌ప్రెస్ రద్దు చేశారు.

దారి మళ్లించిన రైళ్లు

ఈ రైళ్లు వయా పగిడిపల్లి–గుంటూరు–విజయవాడ మీదుగా రాకపోకలు సాగిస్తాయి.

ఈనెల 16,17 తేదీల్లో షాలిమార్–హైదరాబాద్ (18045)ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్, 17, 18 తేదీల్లో హైదరాబాద్–షాలిమర్ (18046)ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్, 6, 7 తేదీలతోపాటు 9 నుంచి 17వ తేదీ వరకు విశాఖపట్నం–లోకమాన్య తిలక్ టెర్మినస్ (18519) ఎల్టీటీ ఎక్స్‌ప్రెస్, 10 నుంచి 18వ తేదీ వరకు లోకమాన్యతిలక్ టెర్మినస్– విశాఖపట్నం (18520) ఎల్టీటీ ఎక్స్‌ప్రెస్, 16, 17 తేదీల్లో భువనేశ్వర్–ముంబయి (11020)కోణార్క్ ఎక్స్‌ప్రెస్, 16,17 తేదీల్లో ముంబయి–భువనేశ్వర్(11019) కోణార్క్ ఎక్స్‌ప్రెస్.

ఈ రైళ్లు రెగ్యులర్ మార్గంలో కాకుండా విజయనగరం, రాయగడ, రాయ్‌పూర్, నాగ్‌పూర్ మీదుగా రాకపోకలు సాగిస్తాయి.

ఈనెల 9 నుంచి 17వ తేదీ వరకు విశాఖపట్నం–న్యూ ఢిల్లీ(20805) ఏపీ ఎక్స్‌ప్రెస్, 9 నుంచి 17వ తేదీ వరకు న్యూఢిల్లీ–విశాఖపట్నం(20806) ఏపీ ఎక్స్‌ప్రెస్, 7,14వ తేదీల్లో విశాఖపట్నం–గాంధీదాం (20803) ఎక్స్‌ప్రెస్, 10,17వ తేదీల్లో గాంధీదాం –విశాఖపట్నం(20804) ఎక్స్‌ప్రెస్ , 10,17వ తేదీల్లో పూరీ–ఓఖా(20819)ఎక్స్‌ప్రెస్ , 6, 13వ తేదీల్లో ఓఖా–పూరి (20820)ఎక్స్‌ప్రెస్ , 11,15,18వ తేదీల్లో విశాఖపట్నం–హజరత్ నిజాముద్దీన్ (12803) ఎక్స్‌ప్రెస్, 10, 13, 17వ తేదీల్లో హజరత్ నిజాముద్దీన్–విశాఖపట్నం (12804)ఎక్స్‌ప్రెస్.